విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 11, నవంబరు 2025

విద్యారంగం సమస్యలపై 12న ఏఐఎస్ఎఫ్ ముగింపు సభ

విజయవంతం చేయాలంటూ పోస్టర్ విడుదల

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన ముగింపు సభ జయప్రదం చేయాలని సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో గోడపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి హనుమంతురాయుడు, ఈ.కుళ్లాయిస్వామిలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్చాపురం నుంచి అనంతపురం వరకు 23 రోజులపాటు పర్యటించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రతి జిల్లాలో సభలో సమావేశాలు ఏర్పాటు చేసి విద్యార్థులను కలుసుకొని వారి సమస్యలు తెలుసుకుని ఈనెల 11న అనంతపురం నగరానికి బస్సుయాత్ర చేరుకుంటుందన్నారు. అదే రోజు నగరంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, 12న సప్తగిరి సర్కిల్‌లో వేలాది మంది విద్యార్థులతో భారీ ముగింపు సభకు ఏర్పాటు ముమ్మరంగా జరుగుతున్నాయని, ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జాతీయ, రాష్ట్ర నాయకత్వం హాజరౌతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య, విద్యను పూర్తిగా ప్రైవేటీకరణ చేసి పేద విద్యార్థులకు వైద్య, విద్యను దూరం చేసే విధంగా పిపిపి విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తుందని దీన్ని ఏఐఎస్ఎఫ్ ఉద్యమం ద్వారా అడ్డుకొని తీరుతుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.కుళ్లాయిస్వామి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే వంద రోజుల్లో విద్యార్థుల సమస్యలను తీరుస్తామని హామీ ఇచ్చిన నారా లోకేష్ ఇంతవరకు పెండింగ్లో ఉన్న రూ. 6400 కోట్ల పీజీ రియంబర్స్మెంట్ బకాయిలు ఎందుకు విడుదల చేయలేదని నిలదీశారు. ఎస్.కే యూనివర్సిటీ సాక్షిగా విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉన్నత చదువుకు శాపంగా మారిన జీవో నెం. 77ను రద్దు చేస్తామని ఇచ్చిన హామీ ఎటు పోయిందని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న 3480 ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జైల్లో ఉంటున్న ఖైదీలకు రోజుకు 150 రూపాయలకు పైగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయిస్తుంటే హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులకు రోజుకు 53 రూపాయలు మాత్రమే కేటాయిస్తున్నారని మండిపడ్డారు. బహిరంగ సభకు విద్యార్థిని విద్యార్థులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, నగర అధ్యక్ష, కార్యదర్శులు మంజునాథ్, ఉమామహేష్ నాయకులు నాని, సుమన్, బాబ్జాన్, అఫన్ పాల్గొన్నారు.

కానిస్టేబుళ్ల శిక్షణను వెంటనే ప్రారంభించాలి..

ఏఐవైఎఫ్ జిల్లా సమితి డిమాండ్

విశాలాంధ్ర-అనంతపురం : రాష్ట్రవ్యాప్తంగా 2022లో ఎంపికైన పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణ తక్షణమే ప్రారంభించాలని ప్రభుత్వానికి అఖిల భారత యువజన సమాఖ్య విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ సచిన్ రాజేంద్రకి సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ లో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్ వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ 2022 నవంబరులో రాష్ట్ర పోలీస్ శాఖ కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి తదనంతరం ప్రిలిమినరీ, ఫిజికల్ టెస్టులు, మెయిన్స్ మెడికల్ పరీక్షలు పూర్తి చేసి, తుది ఫలితాలు ప్రకటించగా సుమారు 6,100 మంది యువతులు, యువకులు ఈ నియామక ప్రక్రియలో విజయవంతం అయ్యారని పేర్కొన్నారు. పరీక్షలు పూర్తయి నాలుగేళ్లు గడిచినా ఇప్పటికీ శిక్షణ ప్రారంభం కాలేదన్నారు. దీనివల్ల వేలాది మంది యువత ఆశాభంగానికి, నిరుత్సాహానికి గురి అవుతున్నారన్నారు. పోలీస్ శాఖలో చేరే అవకాశంతో కుటుంబాలు గర్వపడినా, ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం మరియు ఆలస్యం కారణంగా తీవ్రమైన మానసిక, ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని తక్షణ చర్యలు తీసుకోవాలని, కింది అంశాలను స్పష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎంపికైన 6,100 మంది కానిస్టేబుళ్ల శిక్షణ షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని శిక్షణ ప్రారంభంలో జరిగిన అనవసర ఆలస్యానికి బాధ్యత వహించే అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్షులు కోట్రెష్ మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రభుత్వ నియామక ప్రక్రియలకు స్పష్టమైన సమయపట్టిక రూపొందించి ఖచ్చితంగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి ఏఐవైఎఫ్ అనంతపురం ఏఐవైఎఫ్ జిల్లా ఉపా అధ్యక్షులు కార్యదర్శులు దేవ. ధనుజయ్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-గుత్తి : 69వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఖురాష్ ఛాంపియన్‌షిప్‌లో గుత్తి బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని లలిత రాష్ట్రస్థాయిలో సిల్వర్ మెడల్, మంజుల గోల్డ్ మెడల్ సాధించింది. మంజుల ఉత్తర ప్రదేశ్‌లో జరిగే నేషనల్ లెవల్ మీట్‌కు సెలెక్ట్ ఎంపికయ్యారు. ఈ ఇద్దరు విద్యార్థినులకు సోమవారం హెచ్ఎం సుంకన్న ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున నగదు బహుమతిని అందజేసి అభినందించారు. క్రీడల్లో మంచిగా రాణించాలని ఇది వారి శారీరక మానసిక స్థితి ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని సూచనలు ఇచ్చారు పీడీలు సరోజ, శ్యామల, లోకేశ్వరిలను ప్రశంసించారు. అనంతరం డివైఈఓ మల్లారెడ్డి వారిని అభినందించారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు చిన్నప్ప యాదవ్

విశాలాంధ్ర-శింగనమల: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని, సింగనమల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్ అధ్యక్షతన తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 18.35లక్షల ఎకరాల్లో వేరుశనగ, మొక్కజొన్న, పత్తి తదితర అనేక పంటలు సాగుచేశారని జూన్‌లో విత్తినప్పటి నుండి సరిగా వర్షాలు కురువలేదని, కోతలు జరుగుతున్నాయి, కాని గిట్టుబాటు ధరలేక రైతులు అప్పుల పాలవుతున్నారని, వేరుశనగకు 35వేలునుండి 40వేలువరకు పెట్టుబడి పెడితే కేవలం రెండు, మూడు బస్తాలు దిగుబడివస్తే అదికూడ క్వింటా ధర5వేల నుండి 6వేలు అడుగుతున్నారన్నారు. మొక్కజొన్న పంట ఎకరాకి పెట్టుబడి 30 వేలు ఖర్చు చేశారన్నారు. నెల కిందట రూ.2300 ఉన్న మొక్కజొన్న నేడు క్వింటా ధర రూ.1700కు రావడంవల్ల రైతులు నష్టపోతున్నారన్నారు. ఆ ధరకూడ రెండునెలలు అప్పుగా రైతులనుండి ప్రయివేట్ వ్యాపారస్తులు కోనుగోలుచేస్తున్నారని, వర్షానికి తడిసిందిని అమాంతం రేట్లు తగ్గిస్తున్నారన్నారు. అందుకోసం క్వింటా మొక్కజొన్నలను 2,500 తో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.వేరుశనగ రైతుల పరిస్థితి కూడా చాలా దుర్భరంగా ఉందని వేరుశనగ క్వింటా బస్తా రూ.10 వేలతో కొనుగోలు చేయాలన్నారు. అరటిధర రూ.2వేలకు పడిపోయిందని, చీనీ ధర కూడా పతనమైందన్నారు. దిక్కుతోచక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా పత్తి క్వింటా రూ.12వేలతో కొనుగోలు చేయాలని, జిల్లాను కరువుజిల్లాగా ప్రకటించి అన్నివిధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మధుయాదవ్, సీపీఐ మండల సహాయ కార్యదర్శులు చేనేత మధు, చికెన్ బాషా, సీపీఐ సీనియర్ నాయకులు నారప్ప, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఓబులపతి, రామసుబ్బా రెడ్డి, రుప్లానాయక్, నారాయణస్వామి, ప్రభాకర, అజయ్, కుళ్ళాయి స్వామి, వేంకటేష్ నాయక్ శ్రీనివాసులు, రమణయ్య, బాషా, వేంకటేష్, మంగమ్మ, గమ్మాబాయి, తాతయ్య పాల్గొన్నారు.

యాడికిని కరువు మండలంగా ప్రకటించాలి..

యాడికి తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం నిరసన

విశాలాంధ్ర-యాడికి : జూన్, జూలైల్లో వర్షాలు లేకపోవడంతో యాడికి మండల వ్యాప్తంగా రైతన్నలు పత్తి, వేరుశనగ సహా పలు పంటలు నష్టపోయారని, వారిని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ సోమవారం రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్ రైతు సంఘం సిపిఐ నాయకులతో కలిసి తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘము ఉపాధ్యక్షులు వి.వెంకట రాముడు యాదవ్ మాట్లాడుతూ ఆరైతుల పరిస్థితి చాలా కష్టంగా ఉందని, పెట్టిన ఖర్చు కూడా రాకుండా పోయిందన్నారు. అయినప్పటికీ ఈ ప్రాంతాన్ని ఇప్పటివరకు కరువు మండలంగా ప్రకటించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తికి క్వింటాకు రూ.12,000 గిట్టుబాటు ధర ఇవ్వాలని, వేరుశనగ తదితర పంటలను ప్రభుత్వం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. అరటి ధరలు పడిపోవడంతో అరటి రైతులకు కూడా సాయం అందించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి రైతుకు రూ.20 వేలు ఇవ్వాలని, పంట నష్టం పరిహారం వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమములో తాడిపత్రి నీయో జకవర్గ అధ్యక్ష కార్యదర్శులు ఓబిరెడ్డి, ఆది నారాయణ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ సీనియర్ నాయకులు నబి రసూల్ గరిడి శివన్న పట్టణ కార్యదర్శి చిన్నకుళ్ళాయిరెడ్డి, వెంకట రమణ, రామప్ప, ఆదిరంగారెడ్డి, మారుతి ప్రసాదు, వెంకట నాయుడు కొత్తపల్లి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి : సీపీఐ

విశాలాంధ్ర-నార్పల : స్థానిక మేజర్ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎంపీడీవో మమతాదేవి సిపిఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి మండల కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుంచి మేజర్ పంచాయతీ కార్మికులు సమ్మెలో ఉండడం వల్ల రోడ్డుపై చెత్త చెదారం ఎక్కువగా పేరుకుపోతూ ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. డ్రైనేజీ నీళురోడ్డుపైకి పొంగిపొర్లుతున్నాయి. ఈ సమస్యల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వెంటనే పంచాయతీ సంబంధించిన అధికారులు డిసిఐ వెంటనే మేజర్ పంచాయతీ కార్మికులతో చర్చలు జరిపి నార్పల మేజర్ పంచాయతీ కార్మికులను విధులకు హాజరు అయ్యేలా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి చాపల రామంజి, నాగరాజు, పెద్దక్క, నారాయణప్ప. శివ శంకర, మదర్, బి.పెద్దన్న, అల్తాఫ్, యంగప్ప, ప్రకాష్, భాష పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు మాంటిస్సోరి ఎలీట్ విద్యార్థులు

విశాలాంధ్ర-రాప్తాడు: ప్రకాశం జిల్లాలో ఈనెల 23, 24, 25 తేదీలలో జరుగనున్న రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ క్రీడాపోటీలకు రాప్తాడు మండలంమాంటిస్సోరి ఎలీట్ విద్యార్థులు పవన్ తేజ, రక్షిత, గురువర్షిణి, లిఖిత్‌లు ఎంపికైనట్లు డి.కృష్ణ భరత్, కరస్పాడెంట్ కృష్ణ సమీర సోమవారం తెలిపారు. అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో ఆదివారం జరిగిన క్రీడాపోటీలలో అండర్-14 కేటగిరీలో 8వ తరగతి చదువుతున్న పవన్ తేజ, రక్షిత, 10వ తరగతి చదువుతున్న గురువర్షిణి, 11వ తరగతి చదువుతున్న లిఖిత్ అండర్ -19 కేటగిరిలో హ్యాండ్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను పాఠశాల ఎం.డి, కరస్పాండెంట్‌తోపాటు ప్రిన్సిపాల్ ప్రతాప్‌రెడ్డి అభినందించారు. అదేవిధంగా విద్యార్థులను మెరికల్లా తీర్చిదిద్దిన కోచ్ ఉదయ్‌ను అభినందించారు.

ప్రజా సంక్షేమమే వైసీపీ ధ్యేయం

కూటమి పాలనంతా దోపిడీ మయం మాజీ ఎంపీ డా.తలారి రంగయ్య

విశాలాంధ్ర-శెట్టూరు : కూటమి ప్రభుత్వ మోసపూరిత, అవినీతి పాలనపై అలుపెరుగని పోరాటాతో ప్రజా సంక్షే మమే ధ్యేయంగా వైఎస్సార్సీపీ పనిచేస్తుందని మాజీ ఎంపీ తలారి రంగయ్య అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ సోమవారం మండల పరిధిలో ముచ్చర్లపల్లి గ్రామంలో వైసీపీ నాయకులతో కలిసి కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తలారి రంగయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్ హాజరై మాట్లాడుతూ రూ.8 వేల కోట్లతో 17 మెడికల్ కళాశాల నిర్మాణాలను ప్రారంభించిన ఘనత మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డికే దమ్కుతుం దన్నారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసి కోట్ల రూపాయలను దండుకోవాలని చూస్తున్నదన్నారు. మెడిసిన్ విద్యను పేద విద్యార్థులకు అందని ద్రాక్ష చేసి విద్యార్థుల జీవితాలను చీకటిమయం చేస్తున్నారన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్ నేతృత్వంలో ఉద్యమాలు చేసి కూటమి ప్రభుత్వ మెడలువంచి ఇప్పటికే అన్నదాత సుఖీభవ, ఫీజు రీయింబర్స్మెంట్ సాధించామని గుర్తు చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు తాజాగా చేపట్టిన కోటి సంతకాల ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయా లన్నారు కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు ఎమ్మెస్ రాయుడు, జెడ్పీటీసి మంజునాథ్, సోమనాథ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వెంకటేశు , డి.తిప్పేస్వామి, బోయ వీరాంజనేయులు పాల్గొన్నారు.

దారిలో గుండు రాళ్లను తొలగించండి

విశాలాంధ్ర-కణేకల్లు: దర్గాహొన్నూరులో ప్రసిద్ధిగాంచిన పురాతనమైన హొన్నూరువలి తాత దర్గా ఉన్నది.మాల్యం నుండి దర్గాహొన్నూర్‌కు వెళ్లవలసిన దారిలో మాల్యం పెట్రోల్ బంక్ దగ్గర టీ క్రాస్‌లో రోడ్డుకు అడ్డంగా పెద్ద పెద్ద రాళ్లు వేశారు కానీ తీయడం మరిచిపోయారు. ప్రతిరోజు కనేకల్ నుండి హొన్నూరు మీదుగా వందల మంది ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రయాణం చేస్తుంటారు. ఈ దారిలో ఉన్న రాళ్లు పొరపాటున వాహనదారులకు తగిలితే చాలా ప్రమాదం జరిగే అవకాశం ఉంది. సోమ, మంగళవారం దర్గా హొన్నూరు వలి ఉరుసు వైభవంగా జరుగుతుంది. హిందూ ముస్లిం అనే భేదాభిప్రాయాలు లేకుండా జాతరకు రాత్రి పగలు అనే భేదం లేకుండా భక్తులు వెళ్తుంటారు.. ప్రమాదం జరగక ముందే అక్కడ ఉన్న పెద్దపెద్ద గుండు రాళ్లను అధికారులు నాయకులు అక్కడి నుంచి తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-ఉరవకొండ : మండలం బూధగవి గ్రామంలో అనంతపురం-బళ్లారి ప్రధాన రహదారి నుంచి సూర్యనారాయణ స్వామి దేవాలయం వరకు రూ.38 లక్షలతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి సోమవారం మాజీ ఎంపీపీ కేజే కుల్లాయప్ప ఆధ్వర్యంలో భూమి పూజచేసి పనులు ప్రారంభించారు. టిడిపి నాయకులు చిరంజీవి, నాగేంద్ర, భీమన్న, చక్రి, అఖిల్, రామాంజనేయులు లాలుస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ టిడిపి సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసరావు సహకారంతో రోడ్డు నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే వివిధ ప్రాంతాల నుంచి సూర్యనారాయణ స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్య కరంగా ఉంటుందన్నారు.

గర్భవతులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-విడపనకల్లు: పి.కొట్టాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ జయకుమార్, డాక్టర్ కళ్యాణ చక్రవర్తి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. 38 మంది గర్భవతులకు పరీక్షలు నిర్వహించారు. పోషక ఆహార విలువల గురించి ఆసుపత్రిలో ప్రసవం గురించి తెలియజేశారు. హాజరైన గర్భిణులకు రక్త, మూత్ర పరీక్షలు అవసరమైన వారికి ఉచిత మందులు అందజేశారు. శ్రీ బావికాటి లక్ష్మమ్మ రంగయ్య మెమోరియల్ ట్రస్ట్ కొట్టాలపల్లి వారు ఉచితంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి తిరుపాల్‌నాయక్, హెల్త్ సూపర్వైజర్లు కుతుబుద్దీన్, పద్మ కుమారి, ఎంఎల్ హెచ్పిలు పాల్గొన్నారు.

ఘనంగా సర్మాస్ హుస్సేనీ ఉరుసు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని దర్గాహొన్నూరు సర్మాస్ హుస్సేనీ స్వాముల ఉరుసు ఘనంగా నిర్వహించారు. సోమవారం అనేక ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామికి చాదర్, పూలమాలలు, చక్కెర సమ ర్పించారు. పిల్లలకు దర్గా ఆవరణలో చక్కెర తూకాలతో మొక్కులు చెల్లించుకున్నారు. కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల నుంచి వందలాది మంది భక్తులు తర లివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు.మంగళవారం ఉదయం తెల్లవారుజామున సర్మాస్ హుస్సేనీ షంషేర్ నిర్వహించనున్నారు.

వెంకటంపల్లి తాండాలో నీటి సమస్య..

ట్రాన్సుఫార్మర్ ఏర్పాటు చేయాలని గ్రామస్థుల విజ్ఞప్తి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కంబదూరు మండలం వెంకటంపల్లి తాండాలో ట్రాన్స్ఫార్మర్ లేకపోవడంతో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. తాండా కాలనీలో నీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం కంబదూరు తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, తమ సమస్యలను వివరిస్తూ తహసీల్దార్‌కు ఫిర్యాదు అందజేశారు. గ్రామస్థులు రాజా నాయక్, తిమ్మానాయక్, హేమ్లా నాయక్, వెంకటేష్ నాయక్, హనుమాన్ నాయక్ మాట్లాడుతూ "గతంలో ఒక రైతు పొలం నుండి తాత్కాలిక కనెక్షన్ ద్వారా కాలనీలోకి నీరు పంపించేవారము. అయితే ఆ కనెక్షన్ నిలిపివేయడంతో ఇప్పుడు గ్రామంలో నీటి సమస్య తీవ్రమైందని తెలిపారు. వెంటనే కొత్త ట్రాన్సుఫార్మర్ ఏర్పాటు చేసి తాండాకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, తాగునీటి సరఫరా పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. తహసీల్దార్ గ్రామస్థుల ఫిర్యాదు స్వీకరించి, సంబంధిత శాఖాధికారులకు సమాచారం అందజేస్తూ సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

నివేశ స్థలాలను కేటాయించాలి

విశాలాంధ్ర-గుత్తి : సీపీఐ ఆధ్వర్యంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి రాజు యాదవ్ అధ్యక్షతన ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని సోమవారం స్థానిక ఆర్ అండ్‌బి అతిథి గృహం నుండి ఎన్టీఆర్ విగ్రహం కూడలి మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. స్థానిక సిపిఐ నాయకులు మాట్లాడుతూ గత తొమ్మిది నెలల నుండి మున్సిపాలిటీ కమిషనర్ పలుమార్లు ఇంటిని నివేశ స్థలాల నిమిత్తం వినతి పత్రాలు అందజేయగా 1000మందికి పైగా ఆన్లైన్లో పొందుపరచారని తెలిపారు. ఆ ఆన్లైన్ అప్లికేషన్లు అన్నీ కూడా తహశీల్దార్‌కు అందజేశారు. అదేవిధంగా చెట్నేపల్లి సమీపంలో గల సర్వే నంబర్ 122 సి 35 ఎకరాల విస్తీర్ణం గల ఈ భూమిలో పేదలకు ఇళ్ల పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు. 20 రోజులు సమయం గడువు లోగా ఆ భూమిని సిపిఐ ఆధ్వర్యంలో జెండాలు పాతి ఆక్రమిస్తామని తహసీల్దార్‌కు చెప్పారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రాజు యాదవ్ అధ్యక్షతన మండల కార్యదర్శి జి రామదాసు సిపిఐ నాయకులు రమేష్ మండల సహాయ కార్యదర్శి నరసింహయ్య, వెంకట్ రాముడు పట్టణ సహాయ కార్యదర్శి నజీర్ మహమ్మద్ ఆటో వర్కర్స్ నాయకులు ఆర్.బి రామంజినేయులు రజాక్ సురేష్, మహమ్మద్, శివ సీనియర్ నాయకులు డేనియల్ రామకృష్ణ గోపాల్ తదిరులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు కృష్ణవేణి విద్యార్థులు ..

విశాలాంధ-పామిడి: మండల పరిధిలోని కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు తైక్వాండో క్రీడలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో టి.సత్య బ్రూస్లీ, తిరుపతి అభిరామ్, హెచ్. నవనీత్, నేనావత్ కీర్తి వన్నె శ్రీ, ఎస్.జతిన్ రెడ్డి, ఎస్కే. షాకీర్, టి.సత్య గౌరవ్ లీ, వై. గోకుల్ కృష్ణ, బనావత్ ఉమామహేశ్వరి, బి.భవిష్యరెడ్డి, పి.అస్పియా ఐమాన్, వై.చరణ్ తేజ్‌లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ విద్యార్థులు ఈనెల 14 నుంచి 16 వరకు కాకినాడలో జరగనున్న 39వ సబ్-జూనియర్ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొననున్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన చిన్నారులను పాఠశాల కరస్పాండెంట్ అనురాధరెడ్డి, ఇన్‌చార్జ్ కే.శశికళ, పి.ఈ.టి వెంకటరమణ, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

మున్సిపల్ చైర్మన్‌గా తిమ్మప్ప..

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం మున్సిపల్ కార్యాలయంలో హరిజన తిమ్మప్ప మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్‌గా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ చైర్మన్‌గా ఉన్న తలారి రాజ్‌కుమార్‌ను పదవి నుండి తప్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా ఉన్న హరిజన తిమ్మప్పను మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్‌గా నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆయనకు మున్సిపల్ సిబ్బంది, నాయకులు, ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చిన ఉత్తర్వులను చైర్మన్ తిమ్మప్పకు కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ అందజేశారు.

జిల్లా స్థాయి చెకిముఖి పరీక్షల్లో 'ఆదర్శ'ం

విశాలాంధ్ర-కణేకల్లు : స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఇటీవల నిర్వహించిన మండల స్థాయి చెకిముఖి ప్రతిభ పరీక్షల్లో కనేకల్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఆదర్శ పాఠశాల విద్యార్థినులు డి.అఖిల, ఎల్.ఈందుప్రియ, బి.కావ్య ఈశ్వరిలు విశిష్ట ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి చెకిముఖి పరీక్షలకు ఎంపిక అయ్యారు. ప్రిన్సిపాల్ రెహానా బేగమ్ మాట్లాడుతూ ఈ విజయం ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల ఫలితం" అని పేర్కొన్నారు.

చలో ఢిల్లీ విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కూడేరు : పద్మశ్రీ మందకృష్ణ మాదిగలి ఆదేశాలు మేరకు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ ఈనెల 17న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ కూడేరులో కరపత్రాలను విడుదల చేశారు. ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ మాదిగ హాజరయ్యారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ జరిగిన దాడి నిరసిస్తూ ఆ వ్యక్తిని కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్ఎస్‌పి ఉరవకొండ నియోజకవర్గ కన్వీనర్ కూడేరు రాజు కూడేరు ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులు విజయ్, సీనియర్ నాయకులు లక్ష్మన్న పాల్గొన్నారు.

న్యాయం చేయాలని ఆర్డీవోకు వినతి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: మండల పరిధిలోని మల్లిపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయదలిచామని ఆ గ్రామస్తులు తెలియజేశారు. ఆదివారం రాత్రి గ్రామంలో గ్రామ కంఠం భూమిని పరిశీలిస్తుండగా, కొంతమంది అగ్ర కులానికి చెందిన వారు దౌర్జన్యంగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసేకి వీలులేదని అడ్డుకున్నారన్నారు. ప్రభుత్వానికి పన్నులు చెల్లించే ఉద్యోగస్తులకు గ్రామకంఠం భూమిని ఎలా ఇస్తారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చొరవ తీసుకొని అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసే విధంగా చూడాలని ఆర్డీఓకు విన్నవించారు కొందరు దౌర్జన్యంగా దళితులపై దాడులు చేస్తున్నారని అలాంటి వారిపై తక్షణమే కేసు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘము అధ్యక్షులు తిప్పేస్వామి నాయక్, జన జాగృతి అధ్యక్షులు ఆర్కే రాజు, వెంకటరమణ, ఓబులేసు మధు పాల్గొన్నారు.

కుష్టుపై అవగాహన కల్పించాలి

కలెక్టర్ ఓ.ఆనంద్

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లాలో కుష్టు వ్యాధిపై ఉన్న అపోహల గురించి ప్రజలకు అవగాహన కల్పించి. కుష్టు వ్యాధి సోకినా ప్రతి వ్యక్తిని గుర్తించి చికిత్సలు అందించాలని కలెక్టర్ ఒ.ఆనంద్ వైద్య అధికారులను సిబ్బందిని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్‌లో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంపై జిల్లాస్థాయి అధికారులు అందరికి వివరించారు. జిల్లాలో నవంబర్ 17వ తేది నుండి 30వ తేదీ వరకు 14 రోజులు పాటు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రతి ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టి కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వైద్య సౌకర్యాలు అందించాలన్నారు. కుష్టు ప్రాథమిక ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య సేవలు అందిస్తే ఆరు మాసాలలో పూర్తిగా నయం అవుతుందన్నారు. అన్ని పాఠశాలల్లో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయించాలని అన్నారు. పిజిఆర్ఎస్‌లో వివిధ శాఖల అధికారులు, డీఎంహెచ్ఓ ఈ బి. దేవి, జిల్లా లెప్రసి ఎయిడ్స్, టీబీ. జిల్లా అధికారి డా.జయలక్ష్మి, డిఎస్ఎంఒ డా.కె.గంగాధర్ రెడ్డి. పిఎంఒఎ. నాగన్న, డీపీఎం ఒరామదాసు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, మంగళవారం 11, నవంబరు 2025

తనకంటి వారి పల్లిలో చీకటి రాజ్యం..

విశాలాంధ్ర-అమడగూరు: మండల పరిధిలోని తనకంటి వారి పల్లి గ్రామంలో కొన్ని నెలలుగా విద్యుత్ తీగలు పాడైపోవడంతో రాత్రివేళలు చీకట్లో జీవనం సాగిస్తున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ తీగలు సర్క్యూట్ అయ్యి కాలిపోయి తెగిపోయినా, అధికారులకు అనేకసార్లు తెలియజేసిన పట్టించుకోవడం లేదన్నారు. ఈ సమస్యను తెలుసుకున్న సిపిఐ మండల నాయకులు కార్యదర్శి రామాంజనేయులు, ఉప కార్యదర్శి శివన్న, పకీరప్పలు సోమవారం ప్రజా వేదికలో తాసిల్దార్ రామనాథరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని గ్రామానికి సక్రమమైన విద్యుత్ సరఫరా కల్పించాలని కోరారు. గ్రామస్తులు నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉప కార్యదర్శి పకీరప్ప మాట్లాడుతూ ప్రజలు ప్రాథమిక సౌకర్యాల కోసం ఇంతకాలం అంధకారంలో జీవించడం దురదృష్టకరమని, అధికారులు ప్రజా సమస్యలను సీరియస్‌గా తీసుకొని,త్వరితగతిన తీగలు, స్తంభాలు మార్చి గ్రామానికి వెలుగు చేకూర్చకపోతే, సిపిఐ నేతృత్వంలో ప్రజా ఉద్యమం తప్పదన్నారు. స్పందించిన తాసిల్దార్ సమస్యను సంబంధిత అధికారులకు ఆన్లైన్ ద్వారా పంపించి గ్రామ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రంగయ్య, వెంకట్రాముడు, గోవిందు అనిల్, వెంకటరమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దళితుల స్మశ్వాన వాటికకు దారి ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-పుట్టపర్తి: దళితుల స్మశాన వాటికకు దారి ఏర్పాటు చేయాలని సోమవారం చిలమత్తూరు మండలం కొర్లకుంట గ్రామానికి చెందిన దళితులు పుట్టపర్తి కలెక్టరేట్ ఛాంబర్‌లో బైఠాయించి నిరసన తెలిపి జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతిపత్రం అందజేశారు. బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ, ఎస్సీ,ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకులు సాకే హరిలు మాట్లాడుతూ దళితవాడలో ఎవరు చనిపోయినా ఆరడుగుల జాగా లేక వంక గట్లు మీద పాతి పెట్టాల్సి వస్తుందన్నారు. ఈ క్రమంలోనే ఇటీవల కొర్లకుంటలో నలుగురు వ్యక్తులు చనిపోతే ఆ మృతదేహాలు ఖననం చేసేందుకు దారి లేక ఇళ్ల ముందే మృతదేహాలతో ఎదురుచూపులు చూడాల్సి రావడం పాలకులకు కనిపించలేదా అని ప్రశ్నించారు. చరిత్ర కలిగిన కుటుంబంలో పుట్టి హిందూపురం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న నందమూరి బాలకృష్ణకు ఈ విషయం తెలిసిన ఎందుకు పరిష్కరించడం లేదన్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు జిల్లాకు వచ్చి వెళుతున్నారు కానీ దళితుల గోడు వినిపించలేదా అని వాపోయారు.కొర్లగుంట దళితవాడలో ఇన్ని రోజులు ఎవరు చనిపోయినా మృతదేహాలు ఖననం చేసేందుకు నానా పాట్లు పడుతూ వచ్చామని, భవిష్యత్తులో గ్రామంలో ఎవరు చనిపోతే ఆ మృతదేహాలను పుట్టపర్తి కలెక్టరేట్ వద్దకు ఇక్కడే ఖననం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిఎంసి మెంబర్ రామాంజినప్ప,గోపాలకృష్ణ, పెనుగొండ రవికుమార్, సిహెచ్ ఈశ్వర్, ఊటుకూరు నాగరాజ్, పైడేటి రాందాస్,నరేష్, నారాయణ,రాజశేఖర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

స్కూల్ బస్సులు నిబంధనలు పాటించకకుంటే చర్యలు

విశాలాంధ్ర-కదిరి: వాహనదారులు, డ్రైవర్లు రవాణాశాఖ నియమ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని ఆర్టీఓ శ్రీనివాసులు హెచ్చరించారు. సోమవారం స్థానిక ఆర్టిఓ కార్యాలయ వద్ద ఆర్టిఓ, ఎంవిఐలు వర ప్రసాద్, రాజేష్ లు ప్రైవేటు స్కూల్ వాహనాలు తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రవాణా శాఖ అధికారుల సూచనలు తప్పకుండా పాటించాలని ఆదేశించారు. ప్రైవేటు స్కూల్ బస్సులు కండీషన్ లో పెట్టుకోవాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు.సూచనలు, సలహాలు పాటించకపోతే వాహన ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ వాహనాలు జాగ్రత్తగా నడపాలని డ్రైవర్లకు తెలియజేశారు. దురదృష్ట వశాత్తు బస్సులో ఏమైనా అగ్ని ప్రమాదాలు జరిగితే డ్రైవర్లు ఎలా వ్యవహరించా లో డ్రైవర్లకు సూచించారు. ప్రైవేటు పాఠశాల బస్ డ్రైవర్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోగా అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 251 అర్జీలు రాగా సంబంధిత అధికారులు పరిష్కారం చేయాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్‌తో పాటు డీఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, జిల్లా అధికారులు హాజరయ్యారు. జెసి మాట్లాడుతూ, ఫిర్యాదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పారదర్శకంగా విచారణ జరిపి అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా గడువులోగా సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎక్కువగా భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డును, ఇంటి పట్టాల మంజూరు, పింఛన్లు మంజూరు తదితర సమస్యలపై జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

ఈనెల 17 నుంచి 30 వరకు కుష్టి వ్యాధిపై ఇంటింటి సర్వే నిర్వహించాలని అధికారులను జేసీ ఆదేశించారు. కలెక్టరేట్లో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సర్వే చేపట్టాలన్నారు. కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరిని గుర్తించి వైద్య సౌకర్యాలు అందించాలన్నారు. కుష్టి వ్యాధి లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య సేవలు అందిస్తే ఆరు నెలలలో పూర్తిగా నయం అవుతుందన్నారు.

3 కిలోల గంజాయి స్వాధీనం.. 14 మంది అరెస్టు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బ గ్రామ శివారులోని కాకతీయ హోటల్ సమీపంలోని రైల్వే ట్రాక్ పక్కన పోలీసులు దాడి చేసి గంజాయి విక్రయిస్తున్న ఆరుగురు వ్యక్తులను, గంజాయిని సేవిస్తున్న ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుండి 3 కిలోల గంజాయి, మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు ధర్మవరం డీఎస్పీ బి.హేమంత్‌కుమార్ తెలిపారు. సోమవారం ముదిగుబ్బ అప్‌గ్రేడ్ పోలీస్‌స్టేషన్‌లో ధర్మవరం డిఎస్పీ హేమంత్‌కుమార్ అప్గ్రేడ్ సిఐ జి.శివ రాముడు, సిబ్బందితో కలిసి కేసు వివరాలను డీఎస్పీ మీడియా సమావేశంలో వెల్లడించారు. అరెస్ట్ అయిన వారిలో నందకుమార్ సాయికుమార్ సాయి తేజ నవీన్ కుమార్ రెడ్డి గణేష్‌లు కలిసి అనంతపురం చెందిన షికారి గోవిందు వద్ద నుండి కిలో గంజాయిని రూ.18 వేల కొనుగోలు చేసి చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి రూ.200, రూ.400లకు విక్రయిస్తున్నారు. న్యాయస్థానానికి హాజరు చేసి రిమాండుకు పంపుతున్నామన్నారు.

నిందితుల వివరాలు... ముద్దల నంద కుమార్ (34), ముదిగుబ్బ, ముత్తన సాయి కుమార్ (19), మారాల గ్రామం - బుక్కపట్నం మండలం, మేకల సాయి తేజ (24), ఎస్‌సి కాలనీ, ముదిగుబ్బ, పోతిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి (21), ఆర్ అండ్ బి బంగ్లా సమీపం, ముదిగుబ్బ, ముత్తన గణేష్ (24), దొరిగల్లు రోడ్, ముదిగుబ్బ, షికారి గోవిందు (38), అనంతపురం టౌన్ ముష్టూరు దాదాపీర్ (25), టీచర్స్ కాలనీ, ముదిగుబ్బ, ఈరామన్నగారి నిధికుమార్ (19), చెలిమిబావి వీధి, ముదిగుబ్బ, మేకల నగేష్ (31), చెలిమిబావి వీధి, ముదిగుబ్బ, సాకే పవన్ కుమార్(21), ఎస్‌సి కాలనీ, ముదిగుబ్బ,చెన్నంపల్లి గణేష్ (19), దొరిగల్లు రోడ్, ముదిగుబ్బ, తలసూరి ప్రణవ్ కుమార్ నాయుడు (20), కస్తూర్బా కాలనీ ముదిగుబ్బ, ఇద్దరు బాలనేరస్తులు అని డీఎస్పీ హేమంత్ కుమార్ తెలిపారు ట్రైనీ ఎస్సై భువనేశ్వరి

పట్టణ పరిశుభ్రత, నీటి సరఫరాపై దృష్టి పెట్టండి

విశాలాంధ్ర-ధర్మవరం : మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు రెండు ముఖ్యమైన సమీక్షా సమావేశాలను నిర్వహించారు. ధర్మవరం మున్సిపాలిటీ శానిటరీ అధికారులతో జరిగిన సమావేశంలో పలు విషయాలను తెలియజేశారు. పట్టణంలోని ప్రతి వీధి, ప్రతి వార్డు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఆటంకం లేకుండా చెత్తాచెదారం, డ్రైనేజీ వ్యవస్థలను పూర్తిగా శుభ్రపరచాలని ఆదేశించారు. ధర్మవరం పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా నిలబెట్టడం మనందరి బాధ్యత అని తెలిపారు. ప్రతి ప్రాంతాన్ని శుభ్రంగా, పచ్చదనంతో నింపేలా అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు స్పష్టం చేశారు.

మున్సిపాలిటీ వాటర్‌లైన్ మెన్స్‌తో హరీష్ బాబు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు నీటి సరఫరా నిరాటంకంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడా నీటి కొరత రాకూడదని, నీరు వృధాగా పోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ప్రతి ఇంటికి సమయానికి నీరు అందేలా చూడాలని ఆయన సూచించారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సదుపాయాల మెరుగుదలకు అందరూ కృషి చేశాలయాన్నరు.

బావను దారుణంగా హత్య చేసిన బావమరిది

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని వైయస్సార్ కాలనీలో ఆదివారం రాత్రి భావను బావమరిది అతి దారుణంగా హత్య చేశాడు. టూ టౌన్ సీఐ రెడ్డప్ప తెలిపిన వివరాలు.. మలాన్ భాష (40) మగ్గం నేస్తూ, కారు డ్రైవర్‌గా పనిచేస్తూ తన జీవనాన్ని కొనసాగించేవాడు. ధర్మవరం బోయ వీధికి చెందిన రాధాను 16 సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. తన భార్య మరో యువకుడితో సన్నిహితంగా ఉంటుందని అనుమానించి ఆమెను తీవ్రంగా దండించాడు. ఈ విషయాన్ని రాధ తన సోదరుడు రామచంద్రకు తెలియజేసింది రామచంద్ర తన స్నేహితులతో కలిసి వైఎస్ఆర్ కాలనీలో ఉండు బావ మలాన్ భాష ఇంటికి వెళ్లి గొడవ పెట్టుకున్నాడు. మాట మాట పెరగడంతో అక్కడే ఉన్న పూల కుండీతో మలాన్ భాషా తలపై కొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో రామచంద్రాతో పాటు స్నేహితులపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. పరారీలో ఉన్న వారిని తొందరలోనే పట్టుకుంటామని చెప్పారు.

విశ్వవిద్యాలయ క్రీడా పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం : నవంబర్ 6, 7వ తేదీల్లో గుంతకల్లులో జరిగిన శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం గ్రూప్ సి అంతర కళాశాలల ఫుట్బాల్ ప్రాబబుల్స్ నందు పాల్గొన్న భరత్ కుమార్ రెడ్డి గ్రూప్ ఏ పోటీల నందు బాల్ బాడ్మింటన్‌లో రన్నర్స్‌గా నిలిచిన తమ కళాశాల జట్టు కెప్టెన్ సాయికుమార్, యూనివర్సిటీ టీంకు ఎంపికయ్యారని వివేకానంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ హర్షవర్ధన్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను సోమవారం కళాశాలలో అభినందించారు. ప్రిన్సిపల్ కరణం హర్షవర్ధన్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రీడా పోటీలు నందు కూడా మంచి స్థానాలలో ఉండటం తమకు గర్వకారణమన్నారు. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జ్ రమేష్, ఎన్ఎస్ఎస్ పిఓ శ్రీనివాసులు, అకాడమిక్ ఇంచార్జ్ కృష్ణయ్య, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

గర్భిణులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: గర్భిణులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, కుటుంబ సభ్యులు కూడా తమ సహాయ సహకారాలు గర్భిణీ స్త్రీలకు అందించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత తెలిపారు. దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు హైరిస్కు గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణులకు, వారి సహాయకులకు అవధూత మాదన్న స్వామి ట్రస్ట్ నుంచి ఉచిత భోజనాలను కూడా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాంబశివమ్మ, హెల్త్ సూపర్వైజర్లు రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-ధర్మవరం: రూరల్ పరిధిలోని గ్రామాలలో సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కారానికి కృషి చేయాలని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. రూరల్ పోలీస్ స్టేషన్లో మహిళా పోలీసులకు గ్రామైక్య మహిళా సంఘం వారితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. చిన్న పిల్లల విషయంలో జరిగే నేరాలకు సంబంధించిన వాటి గురించి వివరించారు. జాగ్రత్తలు తీసుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్కు తెలపాలని తెలిపారు. గ్రామాలలో చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు.

చేనేత క్లస్టర్ ఆమోదంపై ధన్యవాదాలు

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరంలో చేనేత క్లస్టర్ ఏర్పాటు చేయడానికి కేబినెట్ ఆమోదం తెలిపినందుకు విజయవాడ మంత్రి సత్యకుమార్ కార్యాలయంలో ధర్మవరం బిజెపి నాయకులు కేక్‌కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ఈ కీలక నిర్ణయం చేనేత రంగ పునరుజ్జీవనానికి దోహదం చేస్తుందని అన్నారు. ధర్మవరం చేనేత పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ అంబటి అరుణ శ్రీ, జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబిలేసు, ముదిగుబ్బ ఎంపిపి ఆదినారాయణ యాదవ్, సురేంద్ర నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మాన్యం భూములు కాపాడాలి

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల కేంద్రంలోని శివాలయానికి చెందిన మాన్యం భూములను అక్రమంగా అనుభవిస్తూ, ఇటీవల కాలంలో వాటిని విక్రయించే ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో, వాటిపై సమగ్ర విచారణ జరిపించి కాపాడాలని కోరుతూ స్థానికులు తహసీల్దార్ దేవేంద్ర నాయక్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. సూర్యనారా యణ రెడ్డి, సాంబశివారెడ్డి, రామిరెడ్డి, దేరంగుల శ్రీనివాసులు మాట్లాడుతూ శివాలయానికి చెందిన మాణ్యం భూములు దేవుని సొత్తు అవుతాయని, వాటిని కొంతమంది సంవత్సరాల తరబడి అనుభవిస్తూ వచ్చినప్పటికీ, తాజాగా వాటిని అమ్ముకునే ప్రయత్నాలు జరగడం చాలా ఆందోళనకరమని పేర్కొన్నారు.అలాగే శివాలయ కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద నిర్మించిన ఆరు వ్యాపార కాంప్లెక్సుల బాడుగలు, ఆదాయం-ఖర్చుల వివరాలు ప్రజలకు వెల్లడించకపోవడంపై కూడా అనుమానాలు వ్యక్తం చేశారు. ఆలయ ఆస్తుల అన్ని లావాదేవీలు పారదర్శకంగా ప్రజల ముందు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. శివాలయ భూములను రక్షించడం ప్రభుత్వానికి, దేవాదాయ శాఖకు బాధ్యత అని వారు గుర్తు చేశారు. భూములను తిరిగి శివాలయానికి అప్పగించాలని కోరారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-తలుపుల: ప్రతి నెల మాదిరిగానే ఈనెల కూడా రూలర్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గర్భవతులకు పౌష్టికాహారం అందించడం జరిగింది. ముఖ్యఅతిథిగా వచ్చిన పులివెందుల డిఎస్పి మురళి నాయక్ మాట్లాడుతూ తను తలుపుల హాస్టల్లో చదువుకున్నానని ఆ జ్ఞాపకాలు గుర్తుకొస్తూ తన వంతు సహాయంగా ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొన్న ఉన్నానని ఇక ట్రస్ట్ ఫౌండర్ మన్సూర్ చిన్నతనంలోనే ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా గొప్పదని పేర్కొన్నారు. ట్రస్టు సేవా కార్యక్రమాలను మెచ్చి డీఎస్పీ మురళి నాయక్ రూ.10 వేలు ట్రస్టుకు డొనేషన్ చేయడం జరిగింది గర్భవతులతో పాటు వైద్య సిబ్బందికి, ఆశా వర్కర్లకు 130 మందికి భోజన సదుపాయం కలిగించారు. ట్రస్ట్ ఫౌండర్ మన్సూర్ డిఎస్పిని సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైద్య అధికారి ఆశ్రిత, సూపర్వైజర్ రామ్మోహన, ఎద్దుల రాముడు, ప్రభు, వేణు, ట్రస్టు సభ్యులు,ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ విగ్రహానికి స్థలాన్ని కేటాయించండి..

విశాలాంధ్ర-పుట్టపర్తి: ధర్మవరంలో మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ విగ్రహం ఏర్పాటుకు స్థల సేకరణ కావాలని కోరుతూ సోమవారం కలెక్టరుకు తుంపర్తి పరమేష్ వినతి పత్రాన్ని అందజేశారు. మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధాని, భారతదేశ ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ, దేశ నిర్మాణంలో పేదరిక నిర్మూలన, అంటరానితనం నిర్మూలన, పేదలకు ఇల్లు, భూమిపంపిణి వంటి ఎన్నో శాశ్వతమైన ప్రజా సంక్షేమ ముద్ర వేశారని తెలిపారు.వారి సేవలకు సార్థకంగా ధర్మవరంలో ఇందిరాగాంధీ కాంష్య విగ్రహం ఏర్పాటుకు అనువైన స్థలం కేటాయించాలని విన్నవించారు. కాంగ్రెస్ నాయకులు కలిమ్,ఆనంద్,దాదాపిర్, రాజు, అమిర్, మధు పాల్గొన్నారు.

యోగి వేమన విగ్రహ ఏర్పాటుకు విరాళం అందజేత ..

విశాలాంధ్ర-గోరంట్ల: యోగి వేమన విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమానికి స్థానికంగా స్పందన వెల్లువెత్తుతోంది. నార్సింపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పెయ్యాల శివారెడ్డి ఈ కార్యక్రమానికి మద్దతుగా తన వంతుగా రూ.1,50,000 విరాళాన్ని సోమవారం గోరంట్ల పట్టణంలోని ఆయన స్వగృహంలో గోరంట్ల రెడ్డి సంఘం నాయకులకు నగదు ను అందజేశారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ వేమన సిద్ధాంతాలు, విలువలు నేటి తరానికి ఎంతో అవసరం. విగ్రహం ద్వారా ఆ సందేశం మరింత మంది యువతకు చేరాలని భావించి ఈ విరాళాన్ని అందిస్తున్నానుఅని తెలిపారు.రెడ్డి సంఘం నాయకులు ఆయన సేవాభావాన్ని అభినందిస్తూ, విగ్రహ ప్రతిష్ఠా పనులను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల రెడ్డి, సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీల్లో మంగళకర విద్యార్థుల గెలుపు

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఈ నెల 6 7 8 తేదీలలో గుంతకల్ ఎస్ఎస్‌జిఎస్ డిగ్రీ కళాశాలలో జరిగిన ఫుట్బాల్ పోటీలలో మంగళకర విద్యార్థులు గెలుపొందారు. సోమవారం మంగళకర విద్యాసంస్థల మేనేజింగ్ ట్రస్ట్ సురేష్ మాట్లాడుతూ గుంతకల్ లో ఫుట్బాల్ పోటీలలో అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాల పురుషులపై మంగళకర విద్యార్థులు గెలుపొందారున్నారు. విద్యార్థులు క్రీడలలో మరింత ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. క్రీడల పోటీలలో కళాశాల యజమాన్యం విద్యార్థులకు మరింతప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ శ్రీమతి ఆర్య ప్రకాష్, ఏవో జయచంద్ర రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేద్దాం

ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

విశాలాంధ్ర - అగళి : గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేద్దామని ఎమ్మెల్యే టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు పేర్కొన్నారు. మడకశిర ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆగళి మండలం నరసంభూది పంచాయతీ, మడకశిర మండలం గౌడనహళ్లి పంచాయతీ , అమరాపురం మండలం బసవన్న పల్లి పంచాయతీ నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నుంచి ఇప్పటివరకు మంజూరైన నిధులు పనుల గురించి చర్చించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు, పార్టీ పటిష్టంగా బలపడేందుకు ప్రణాళికలు రూపొందించుకోవా లన్నారు, గ్రామంలో ఇతరత్రా సమస్యలుంటే తన దృష్టికి గాని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిదృష్టికి తీసుకురావాలన్నారు. జడ్పీటీసీ ఉమేష్,మండల కన్వీనర్ తిప్పేస్వామి, సింగల్ విండో అధ్యక్షులు కుమార్ స్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కేంచుయాదవ్, మండల ప్రధాన కార్యదర్శి జయప్ప, ఆర్ఆర్ రీజెన్సీ అధినేత నారాయణప్ప, పాల్గొన్నారు.

స్వామిత్వపై నోటీసులు జారీ

విశాలాంధ్ర-నల్లమాడ : మండలంలోని కురుమాల, చౌటకుంటపల్లి గ్రామంలో సోమవారం నాగలకట్టవద్ద స్వామిత్వపై అవగాహన సదస్సు కార్యక్రమం పంచాయతి కార్యదర్శి స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వామిత్వ చేసిన గ్రామాలలో సమస్యలు వున్న లబ్ధిదారులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉస్మాన్, రసూల్ పాల్గొన్నారు.

రామాచార్యుల జయంతి వేడుకలు

విశాలాంధ్ర-బుక్కపట్నం : మండల కేంద్రంలోని డైట్ కళాశాల నందు సోమవారం పప్పూరు రామాచార్యుల 129వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. డైట్ కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసానికి పుస్తకాల ఆవశ్యకతను తెలియజేసిన మహోన్నత వ్యక్తిని ఆయన చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాచార్యులు స్మారక కమిటీ ప్రధాన కార్యదర్శి నాగ లింగయ్య, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి ఇలాకాలో అరకొర వైద్యం

విశాలాంధ్ర-తాడమర్రి: రాష్ట్ర అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పేద మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి వారికి ఉచితంగా అందుతున్న వైద్య విద్యను దూరం చేసిందని వైసీపీ మండల యూత్ కన్వీనర్ సిద్దేమోహన్ రెడ్డి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని గాలికి వదిలి, ప్రతిపక్ష నాయకులపైఅక్రమ కేసులు పెట్టి వేధించడం పైనే దృష్టి పెట్టిందని విమర్శించారు. స్వయాన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఇలాకాలోనే పేదలకు అరకొర వైద్య సేవలు అందుతున్నాయని దుయ్యబట్టారు. ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం కోసం అంటూ కుంటి సాకులు చూపుతూ ప్రతి పేషెంట్ నుఇతర ప్రాంతాలకు రెఫర్ చేస్తున్నారని విమర్శించారు. అలాగే ప్రభుత్వం స్వార్థ ప్రయోజనాల కోసం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసి, నిరుపేద విద్యార్థులు యువతకు వైద్య విద్యను అందని ద్రాక్షగా మారాయి అన్నారు. అలాగే గ్రామీణ రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నఏ ఒక్క రోడ్డుకు పట్టేడు మట్టి వేసిన పాపాన పోలేదని విమర్శించారు.

ఘనంగా సామూహిక సీమంతాలు

విశాలాంధ్ర-చిలమత్తూర్: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం సత్యసాయి బాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో 70 మంది గర్భిణీలకు సామూహిక సీమంతాల కార్యక్రమం నిర్వహించారు, ముఖ్యఅతిథిగా డాక్టర్ లావణ్య హాజరై బాబా చిత్ర పటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు గర్భవతులు ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం తీసుకొనుట,కాన్పుకు ప్రభుత్వ ఆసుపత్రికే వెళ్లడం మొదలగు విషయాలు తెలిపారు, ఎల్ఐసి నరసింహారెడ్డి గర్భిణీలకు తాంబూలం,పసుపు, కుంకుమ, చీరలు, పండ్లు పంపిణీ చేశారు. లక్ష్మీపతిరెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జయ చంద్రకుమార్, ఆరోగ్యకార్యకర్త మహేష్, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులను అరికట్టాలి

విశాలాంధ్ర-పెనుకొండ: చిలమత్తూరు మండల విలేఖరిగా పనిచేస్తున్న శంకర్ 9.11.2025 న నాసిరకంగా రోడ్డు నిర్మాణం అనే వార్త రాశాడు. ఈ రోడ్డు నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టర్ నాగరాజు యాదవ్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో కలసి ఆదివారం విలేఖరి శంకర్ పై దాడి చేశాడు.నాగరాజు యాదవ్ అతని కుటుంబ సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పెనుకొండ జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రకాష్, భాను, మురళి, హరి , మధు, నవీన్, నాగార్జున పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై తహసీల్దార్‌కు వినతి

విశాలాంధ్ర- అమడగూరు: మండల పరిధిలోని ఈడికివారిపల్లెలో గత తాగునీటి సమస్య పరిష్కరించాలని స్పందన కార్యక్రమంలో సోమవారం ప్రజా వేదికలో గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. సమస్యను సులుమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలియజేసిన రేపు, మాపు అంటున్నారని గ్రామంలో ఉన్న మంచి నీటి పథకం బోరు మోటార్ సామర్థ్యం తక్కువగా ఉండటం వలన ఊరిలోకి నీళ్లు రావడం లేదని తెలిపారు. తహసీల్దార్ రామనాథరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ జేఈ అనిల్=కుమార్ సమస్య రెండు రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీనివాసులు, వెంకటేష్, సునియా, రామాచారి, కిష్టమ్మ, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ డైరెక్టర్‌గా మణి ప్రియ

విశాలాంధ్ర- హిందూపురం : హిందూపురం నియోజకవర్గం జనసేన పార్టీ నుండి, ఆంధ్రప్రదేశ్ సగర / ఉప్పర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎన్నికైన మణి ప్రియకు హిందూపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ ఆకుల ఉమేష్ శుభాకాంక్షలు తెలిపారు.

విద్యను వ్యాపారంగా మార్చడం దారుణం

విశాలాంధ్ర-ధర్మవరం: విద్యను వ్యాపారంగా మార్చే ప్రభుత్వాన్ని ఖండిస్తున్నామని డీఎస్పి పార్టీ ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్ తెలిపారు. కూటమి ప్రభుత్వం మెడికల్, డెంటల్, పీజీ, సూపర్ స్పెషాలిటీ కోర్సులకు మరోసారి భారీగా ఫీజులు పెంచిన తీరు పూర్తిగా అన్యాయమని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం పేద, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తును నేరుగా నాశనం చేస్తోందని దుయ్యబట్టారు. ఈ ఫీజుల పెంపు విద్యార్థులపై చేసిన దాడి, ఇది విద్యా మాఫియాలకు లొంగిన ప్రభుత్వం చేసిన అక్రమ నిర్ణయం అని,ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ పైన తీవ్ర విమర్శలు కురిపించారు. ముఖ్యమంత్రి పేదల సంక్షేమం గురించి గొప్పలు చెబుతూ, మరోవైపు విద్యను అమ్మకానికి పెట్టడం ద్వంద్వ నీతికి పరాకాష్ట అన్నారు. ఉప ముఖ్యమంత్రి కూడా ఈ నిర్ణయాన్ని ప్రశ్నించకపోవడం విడ్డూరమన్నారు. ముఖ్యంగా ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్పొరేట్ వైద్య కాలేజీల యాజమాన్యాలకు మద్దతుగా నిలబడి, ఫీజుల పెంపును ఆమోదించడం అత్యంత ఘోరం, బాధ్యతా రాహిత్యమన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ కార్యదర్శి రాఘవంపల్లి సాకే హరి కుమార్, ఎస్వి జన సంఘం రాష్ట్ర కార్యదర్శి గుడిగళ్ల ధను, బత్తలపల్లి మండల అధ్యక్షుడు గుమ్మలకుంట అమర్నాథ్, పట్టణ కార్యదర్శి మల్లెపూల మల్లీ, సాకే విజయ్ కుమార్, సాయికుమార్ పాల్గొన్నారు.

రైతులకు అనుసంధానంగా పనిచేయాలి

విశాలాంధ్ర-పెనుకొండ : రైతులకు అనుసంధానంగా అధికారులు పనిచేయాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గీతా రామమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గీతా రామమోహన్ రెడ్డి అధ్యక్షతన వివిధ ప్రభుత్వ శాఖల వారి ప్రగతిని సమీక్షించారు. పంచాయతీ రాజ్, రెవెన్యూ, వ్యవసాయం శాఖ, విద్యుత్ శాఖ, ఉపాధి హామీ, వెలుగు, పశు సంవర్త శాఖ, హౌసింగ్ శాఖ, రవాణా శాఖ, విద్యాశాఖ, సాంఘిక సంక్షేమశాఖ, ఉద్యానవన, సిరికల్చర్ మరియు స్త్రీ శిశు సంక్షేమము శాఖ, పోలీసు శాఖ. మండల వ్యవసాయ శాఖ అధికారి చందన మాట్లాడుతూ మండలంలో ఈ పంట సర్వే 100 శాతం పూర్తయిందన్నారు గుట్టూరులో ఒక వ్యవసాయ డ్రోన్ అంధుబాటులో ఉంధి. ఆ డ్రోన్ పంటలకు మందులను స్ప్రే చేయడానికి ఉపయోగపడుతుందని.. డ్రోన్ వాడకానికి గంటకి 400 నుంచి 500 ఖర్చు అవుతుందని తెలిపారు. ఎకరా 15 నిమిషాలలో స్ప్రే చేయవచ్చు అన్నారు. అ ల ఆగే ఉపాధి హామీ కూలీలకు ఈ కేవైసీ చేస్తున్నారు. ఈకేవైసీ పూర్తి అయిన తరువాత కృత్రిమ మేధ ద్వారా ముఖ గుర్తింపు హాజరు తీసుకోవటం జరుగుతుంది. ఈకేవైసీ చేయిస్తేనే జాబ్ కార్డ్ ఉంటుంధి. మండలములో పశువులకు మొత్తం 40 నీటి తొట్లు ఉపాధి హామీ నిధులతో నిర్మించామని తెలిపారు. రెవెన్యూ శాఖ అధికారులు మాట్లాడుతూ మండలంలో స్మార్ట్ కార్డ్ పంపిణీ పూర్తి అయినది. దిద్దుబాట్ల కొరకు తహశీల్దార్ కార్యాలయమును సంప్రధించాలని కోరారు. వెలుగు అధికారి మాట్లాడుతూ ఫేస్ యాప్ ద్వారా పొధుపు సంగాలలో మహిళా సభ్యులను చేర్చుకోవటం వారి పొదుపు మొత్తాలను పర్యవేక్షించుకునే వెసులుబాటు కలదు. ప్రైవేట్ ఫైనాన్స్ కు వెళ్లకుండా వెలుగు ద్వారానే రుణాలు పొంధాలని మండల పరిషత్ సభ ద్వారా మహిళలను కోరారు.విధ్యుత్ శాఖ పీఎం సూర్య ఘర్ యోజన దరఖాస్తులు అందరికి అందుబాటులో ఉన్నాయి అని, కరెంటు బిల్ 99 శాతం దాకా తగ్గుతుందని తెలిపినారు. అందరూ ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. హౌసింగ్‌శాఖ అధికారి మాట్లాడుతూ మండలంలో 2031 ఇల్లు మంజూరు అయినాయి. మార్చి నాటికి అన్నీ కంప్లీట్ అయితే మాత్రమే బిల్లులు పడుతాయని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు రామాంజనేయులు, చంద్రకళ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరేష్ కృష్ణ, ఎంపీటీసీలు సర్పంచులు, అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 11, నవంబరు 2025

పీజీఆర్ఎస్‌కు అధికారుల గైర్హాజరు

విశాలాంధ్ర-విడపనకల్లు : మండల కేంద్రంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజీఆర్ఎస్) కార్యక్రమానికి తహసిల్దార్, ఇతర శాఖల కీలక అధికారులు హాజరుకాకపోవడం చర్చనీయాంశంగా మారింది. పీజీఆర్ఎస్ జరిగిన ప్రతిసారీ తహసిల్దార్ రాకపోవటంతో రైతులు తమ భూముల సమస్యలకు పరిష్కారం లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంది. దీనికి తోడు మిగిలిన అధికారులు హాజరుకాకపోతేతమ సమస్యలను వివరించేందుకు అవకాశం కోల్పోతుంటారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

గర్భిణులకు మెరుగైన వైద్యం

విశాలాంధ్ర-యాడికి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకం ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్లు డా. పరమేశ్వర్, డా.సాయి సుమన్ రెడ్డి హైరిస్క్ గర్భిణీలకు హిమోగ్లోబిన్, ఆర్‌బీఎస్, హెచ్‌బీఎస్ఏజీ, వీడీఆర్ ఎల్, హెచ్ఐవీ వంటి ల్యాబ్ టెస్టులు రక్తపోటు పరీక్షలు చేసి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. పౌష్టికా హారం తప్పక తీసుకోవాలని, రక్తహీనత ఉన్నవారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐరన్ సుక్రోజ్ ఎక్కించుకోవాలని సూచించారు. హై రిస్క్ గర్భిణీలకు తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు డెంగీ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గునియా వ్యాధుల రక్షణపై అవగాహన కల్పించారు.

రెవెన్యూ క్రీడలకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు

ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - అనంతపురం రూరల్: 7వ రాష్ట్ర రెవెన్యూ క్రీడలు అంతఃపురం జిల్లాలో అనంత క్రీడా వేదిక నిర్వహించి, విజయవంతం అనంతమైన ఆనందాన్ని ఇచ్చిందని అమరావతి ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు అభిప్రాయపడ్డారు. సోమవారం కృష్ణ కళామందిర్ లో ఉన్న రెవెన్యూ అసోసియేషన్ కార్యాలయం నందు 7వ రెవెన్యూ క్రీడ విజయోత్సవం సందర్భంగా కృతజ్ఞతలు తెలిపేందుకు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఏడవ రాష్ట్ర రెవెన్యూ క్రీడా సాంస్కృతిక కార్యక్రమం అనంతపురం ఆర్‌డిటి స్టేడియంలో రెవెన్యూ క్రీడలు విజయవంతం కావడానికి కృషి చేసిన ఉమ్మడి జిల్లా కలెక్టర్లు ఓ.ఆనంద్, శ్యాం ప్రసాద్లకు, జాయింట్ కలెక్టర్లకు, డిప్యూటీ కలెక్టర్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. 26 జిల్లాలు, సీసీఎల్ఏ నుంచి వచ్చిన 1870మంది క్రీడాకారులకు వసతులు మొదలు కొని భోజన వసతి వరకు నీటిని క్షుణ్ణంగా పరిశీలించి ఏర్పాటు చేసిన రెవెన్యూ ప్రతి ఉద్యోగికి, ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖ, మున్సిపాలిటీ శాఖ, పంచాయతీ శాఖ, పాల్గొన్న అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఏడవ రాష్ట్ర రెవెన్యూ క్రీడా సాంస్కృతిక ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్ జయ లక్ష్మి హాజరై క్రీడాకారులతో మమేకమై క్రీడలను ప్రారంభించి ఆమెకు ఉన్న అనుభవాన్ని క్రీడాకారులతో పంచుకున్నా రన్నారు. రెవెన్యూ క్రీడల ముగింపు విజయోత్సవ సభకు హాజరైన రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, బీసీ వెల్ఫేర్ చేనేత శాఖ మంత్రి సవిత, జిల్లాలోని ఎమ్మెల్యేలు హాజరై రెవెన్యూ ఉద్యోగుల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపారన్నారు. రెవెన్యూ ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ముందుంటారని తెలిపా రన్నారు. ఆర్డిటి స్టేడియం ఎంతో మంది క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి రాష్ట్ర స్థాయి నుంచి దేశస్థాయి వరకు క్రీడాకారుల ప్రతిభ చాటే విధంగా శిక్షణలో గొప్ప వేదిక అన్నారు.ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్, జిల్లా రెవెన్యూ ప్రెసిడెంట్ దివాకర్ రావు, సెక్రెటరీ సోమశేఖర్, ట్రేజరర్ పునీత్ కుమార్, రాష్ట్ర విఆర్ఓల అసోసియేషన్ మహిళా ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

వితంతువునైన నన్ను ప్రేమ పేరుతో వంచించి మోసం చేశాడు..

బిడ్డతో సహా నా భర్త పరారీ

విశాలాంధ్ర-పుట్టపర్తి: వితంతువునైన నన్ను ప్రేమ పేరుతో నమ్మించి మోసం చేశాడని బాధితురాలు పసుపులేటి పావని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సతీష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వివాహం చేసుకొని ఓ బిడ్డను కన్నాక ఆ బిడ్డ తన ఆస్తికి ఎక్కడ అడ్డుగా మారతాడో అని నా భర్త బిడ్డను ఎత్తుకెళ్లిపోయాడని తెలిపారు. కురుబలకోట మండలం రిషి వ్యాలీకి చెందిన తనకు ధర్మవరానికి చెందిన వినోద్‌కుమార్ తో వివాహం జరిగిందని, ఐదేళ్లకు వినోద్‌కుమార్ అనారోగ్యంతో మృతి చెందాడని తెలిపారు. అప్పటి నుంచి తన స్వగ్రామమైన రిషి వ్యాలీలో ఉండేదాన్నన్నారు. ఈ నేపథ్యంలో తన అక్క కుమారుడికి వైద్యం చేయించేందుకు మదనపల్లిలో ఆసుపత్రికి వెళ్ళగా అక్కడ టీ.సదుం గ్రామానికి చెందిన శ్రీకాంత్ పరిచయమయ్యాడని, శ్రీకాంత్ తనకు వివాహమైన విషయాన్ని దాచిపెట్టి వివాహం చేసుకుంటానని నమ్మించి 2023లో కదిరిలో పావనితో కాపురం పెట్టాడు. ఈ క్రమంలో పావని గర్భం దాల్చడంతో అబార్షన్ చేయించు కోవాలని చాలాచోట్ల ఆస్పత్రులకు తిప్పాడన్నారు. అందుకు ఆమె అంగీకరించక పోగా పావని బిడ్డను ప్రసవించడం జరిగిందన్నారు. తన ఆస్తికి ఈ బిడ్డ ఎక్కడ అడ్డుగా ఉంటాడోనని బిడ్డతో సహా శ్రీకాంత్ కనిపించకుండా పోయాడని ఇదే విషయమై బి.కొత్తకోట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నాకు న్యాయం చేయాలని కోరారు.

దర్గాకు డీఎస్పీ విరాళం

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక మేజర్ పంచాయతీలో ఉన్న షర్ఫుద్దీన్ బాబా దర్గాకు డిఎస్పి మురళి నాయక్ ప్రస్తుతం పులివెందుల డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు ఇతను తలుపుల లో తన విద్యాభ్యాసం చేశానని ఆ మధురమైన అనుభూతులతో తలుపులకు తన వంతు సహాయం చేయాలంటూ చిన్నప్పుడు చదువుకున్న సమయంలో షర్ఫుద్దీన్ బాబా దర్గా ఉరుసు కు చిన్నతనంలో వెళ్లే వాళ్ళమని ఇప్పుడు కూడా ఆ షర్ఫుద్దీన్ బాబా దర్గాను తమ ఇంట్లో కూడా ప్రార్థిస్తూనే ఉంటామని తెలియజేశారు తన వంతుగా నగదు, రూ.10 వేల రూపాయలు 100 బస్తాల సిమెంటు విరాళము ఇస్తున్నామని తెలియజేశారు దీంతో గ్రామ ప్రజలు కమిటీ సభ్యులు డీఎస్పీ మురళి నాయక్‌కు అభినందనలు పాటు సన్మానం చేశారు. కుమ్మర పేట నివాసులు దర్గా కమిటీ నెంబర్లు పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగాలు

విశాలాంధ్ర-ధర్మవరం: పంట కోత ప్రయోగం వలన పంట దిగుబడి తెలుస్తుందని మండల వ్యవసాయ అధికారి ముస్తఫా తెలిపారు. సోమవారం మండల రెవెన్యూ గ్రామ పరిధిలో పర్యవేక్షణ నిర్వహించారు. ఈ పర్యవేక్షణ లో భాగంగా పంటకోత ప్రయోగాన్ని రైతు జి శివయ్యకు చెందిన 25 చదరపు మీటర్లలో పంటను తొలగించి దిగుబడి అంచనా వేశామని తెలిపారు. 25 చదరపు మీటర్లకు 0.890 గ్రాముల దిగుబడి వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఎంపీఈఓ మీనా, ఏఈఓ అశ్విని పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలోనే సురక్షిత ప్రసవం

విశాలాంధ్ర-శెట్టూరు: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గర్భిణీలకు ప్రసవం సురక్షితమని డాక్టర్ లిఖిత అన్నారు స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం జరిగిన గర్భవతులకు క్లినిక్ డే సందర్భంగా గర్భవతులకు వివిధ రకాలైన పరీక్షలు చేపట్టారు ప్రతిరోజు సమతుల్యమైన ఆహారం తీసుకుంటేనే కడుపులో బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని తెలియజేశారు కార్యక్రమంలో సూపర్వైజర్ మునెమ్మ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ద్రాక్షాయిని, అఖిల, అంజలి, ఇంద్రజ, హరిత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గర్భిణీలకు హెల్పింగ్ హాండ్స్ టీం సభ్యులు సత్యనారాయణ, సుఖేష్, మహేష్, నవీన్, పోషక ఆహారం పంపిణీ చేశారు. సోమవారం చికిత్స నిమిత్తం మండల ఆరోగ్య కేంద్రానికి వివిధ గ్రామాల నుంచి చికిత్స కోసం వచ్చే గర్భిణీలు ఇబ్బంది గుర్తించి హెల్పింగ్ హాండ్స్ సభ్యులు దాదాపుగా 60 మంది దాకా గర్భవతులకు, ఓపి పేషెంట్లుకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించారు. మా మిత్రుల సహకారంతో ప్రతి నెలా చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ లిఖిత, వైద్య సిబ్బంది కమిటీ సభ్యులు సురేష్, బాబు, బాలరాజు రఘు, ఏఎన్ఎమ్స్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-రాప్తాడు : ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్.శివకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం గర్భవతులకు వైద్య పరీక్షలు చేశారు. బీపీ, హెచ్.బి., షుగర్, హెచ్ఐవీ, రక్తపరీక్షలు, వీడీఆర్ఎల్, బరువు, ఫీటల్ హార్ట్ సౌండ్ తదితర పరీక్షలు చేశారు. డాక్టర్ శివకృష్ణ మాట్లాడుతూ ప్రతి గర్భవతి క్రమం తప్పకుండా ప్రతి నెల పరీక్షలు చేయించుకోవాలన్నారు. మంచి పౌష్టికాహారంతోపాటు అంగన్వాడీ ద్వారా ఇచ్చే అదనపు ఆహారం తీసుకోవలన్నారు. ప్రమాదకర గర్భవతులకు ప్రత్యేక పరీక్షలు చేశారు. 70 మంది గర్భవతులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ శివప్రసాద్, సూపర్వైజర్ లు అరుణ, నరసింహ, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్ బాబు, ఫార్మసిస్ట్ మూర్తి, ఎం.పి.హెచ్.ఏ నారాయణస్వామి, ఎం.ఎల్.హెచ్.పిలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో కార్తీక మాస వన భోజనాలు

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని కోన రామలింగేశ్వర స్వామి సన్నిధిన సోమవారం 1996-97 విద్యా సంవత్సరంలో యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేశారు. కార్తీక మాస సోమవారం సందర్భంగా కోన క్షేత్రానికి వచ్చిన భక్తులకు ఉదయం నుంచి సాయంత్రం వరకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అత్యవసర హెల్ప్ లైన్ నంబర్ల పోస్టర్ విడుదల

విశాలాంధ్ర-విడపనకల్లు : మండల కేంద్రంలో మీ కోసం ఉచిత అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లునూ రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల్లోను తహసిల్దార్ కార్యలయంలోనూ, సచివాలయంలోనూ, ఇతర ప్రభుత్వ కార్యాలయలోనూ హెల్ప్‌లైన్ పోస్టర్‌ను విడుదల చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు, మహిళలకు మెరుగైన సేవలందుకోవడాన్ని లక్ష్యంగా ఈ హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశారు బాలల భద్రత కోసం చైల్డ్ హెల్ప్ లైన్ 1098, ఉమెన్ హెల్ప్‌లైన్ 181, పోలీసు హెల్ప్‌లైన్ 100, అత్యవసర వైద్య హెల్ప్‌లైన్ 108, వైద్య సహాయ హెల్ప్‌లైన్ 104, సైబర్ నేరాలు హెల్ప్‌లైన్ 1930, ఫైర్ హెల్ప్‌లైన్ 101, ఎల్పీజీ గ్యాస్ లీక్ హెల్ప్ లైన్ 1906, రోడ్డు ప్రమాదాల హెల్ప్‌లైన్ 1073, జాతీయ అత్యవసర హెల్ప్ లైన్ 101 వివరాలు కూడా పోస్టర్‌లో అందుబాటులో ఉంటాయి అని అధికారులు తెలిపారు.డిప్యూటీ తహసిల్దార్, అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

రోగులకు అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలకు వస్తున్న రోగులకు సత్యసాయి బాబా 100 వ జన్మదిన వేడుకలు సందర్భంగా సోమవారం అన్నదానం ఏర్పాటు చేసినట్టు. రిటైర్డ్ హెచ్ఎం వెంకన్న, సాయి తేజ కళాశాల కరస్పాండెంట్ హేమ, తెలిపారు. ఆసుపత్రి ఆవరణంలో సత్య సాయి బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి భజనలు నిర్వహించారు. ఈ ప్రాంతంలో స్వామి చేసిన ఉచిత వైద్యం. విద్య. తాగునీటి సౌకర్యం గురించి వివరించారు. స్వామి చూపిన సేవ మార్గంలో నడుచుకొని సేవలందించా లన్నారు. శ్రీనివాస్ చౌదరి, సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలపై ఎస్టీ కమిషనర్‌కు వినతి..

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య (ఏపీ జీఎస్) రాష్ట్ర సమితి తరపున గిరిజనుల వివిధ సమస్యలపై విజయవాడలో సోమవారం ఎస్టీ కమిషనర్ సరస్వతికి వినతిపత్రం సమర్పించినట్లు రాష్ట్ర సమితి సభ్యులు నాగరాజు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని గిరిజనులకు ఎస్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించడం జరగడం లేదని ఆక్షేపించారు. గత 20 సంవత్సరాలుగా వైయస్సార్, టీడీపీ ప్రభుత్వాలు మారినా పేద, బడుగు, బలహీన గిరిజనుల జీవన పరిస్థితులు మారలేదని విమర్శించారు. గిరిజన గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, పౌష్టికాహారం లోపం, తాగునీటి సదుపాయం లేకపోవడం, విద్యార్థుల సంఖ్యకు సరిపడ గదులు లేకపోవడం వంటి అనేక సమస్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వాలు గిరిజనుల పట్ల చూపుతున్న నిర్లక్ష్యం మోసం బయటపడిందన్నారు. అడవుల్లో సాగు చేస్తున్న గిరిజనులకు న్యాయం చేయాలంటే అడవి హక్కుల చట్టంను పూర్తి స్థాయిలో అమలు చేయాలని, జీవో నెం. 3ను పునరుద్ధరించాలని, 170 యాక్టు కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో ఎస్టీ జాబితాలో ఇతర కులాలను చేర్చడం తగదని హెచ్చరించారు. గతంలో వైయస్సార్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయడం గిరిజనుల వ్యతిరేకతతో వెనక్కి వెళ్లిందని, అదే గతి ప్రస్తుతం టిడీపీ ప్రభుత్వానికి కూడా తప్పదని తెలిపారు. గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి తరుపున జల్లి విల్సన్, వై.రామాంజనేయులు, రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, మోటా రాముడు, పొట్టి సత్యనారాయణ, శీను నాయక్, రంగనాయకుడు, మన్మధరావు, నాగేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నట్లు నాగరాజు నాయక్ తెలిపారు

రామరాయల శాసనాన్ని గుర్తించిన చరిత్రకారుడు మైనాస్వామి

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల శ్రీ మాధవరాయ స్వామి గుడిలో శ్రీకృష్ణదేవరాయల అల్లుడైన అరవీటి రామరాయల 1559 నాటి శాసనాన్ని గుర్తించినట్టు చరిత్రకారుడు మైనాస్వామి చెప్పారు,గోరంట్లలో సోమవారం నాడు ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మాధవ రాయల గుడి ముఖ మండపం దక్షిణ ద్వారం పక్కన తొమ్మిది అడుగుల పొడవు మూడున్నర అడుగుల వెడల్పు గల పెద్ద తెలుగు దానశాసనాన్ని గుర్తించానని తెలిపారు. మాధవరాయల స్వామి గుడిలో నిత్య పూజలు, కైంకర్యాలు నిర్విఘ్నంగా జరగడం కోసం ఆత్రేయ గోత్రం సోమ వంశోద్భవుడైన మహామండలేశ్వరుడు అరవీటి రామరాయలు శకవర్షం 1481 సిద్ధార్థి సంవత్సరం (జ్యేష్ట మాసం బహుళ 5)లో దాన శాసనాన్ని రాయించాడు.ఆంగ్ల సంవత్సరం ప్రకారం 1559 జూన్ లో గోరంట్ల పరిసరాల్లోని భూములను మాన్యంగా గుడికి దానం చేసినట్టు మైనా స్వామి వివరించారు, శుభమస్తు స్వస్తిశ్రీ జయభ్యుదయ శాలివాహన శకవర్షంబులు 14 81 అగునేటి సిద్ధార్థి సంవత్సరం (జేష్ట బహుళ 5) శ్రీమన్మహా రాజాధిరాజ రాజపరమేశ్వర వీర ప్రతాప శ్రీ వీర సదాశివ మహారాయలు విద్యానగరమందు రత్న సింహాసనారూఢుడై పృథ్వీ రాజ్యం చేయుచుండగా" అని శాసనం సాగుతున్నది. శాసనం పై భాగంలో ఆంజనేయస్వామి శిల్పం నమస్కారముద్రలో సుందరంగా ఉంది. తుళువ సదాశివ దేవ మహారాయలను రాజుగా ఉంచి- బందీ చేసి అరవీటి రామరాయలు అన్నీ తానై రాజ్యాధికారం చలాయించేవాడని గోరంట్ల శాసనంతో పాటు పలు శాసనాలు చెబుతున్నాయని చరిత్రకారుడు పేర్కొన్నారు. నామమాత్రపు రాజును రాజాధిరాజ శ్రీ సదాశివ దేవ మహారాయలు, అరవీటి రామరాయల ఆత్రేయ గోత్రాన్ని, విజయనగరాన్ని (నేటి హంపి) విద్యానగరంగా, గోరంట్లను మాత్రం గోరంట్ల అని శాసనం స్పష్టం చేస్తున్నది. ఈ శాసన పరిశోధనలో పరిశోధకులు మైలారం మహేష్, నాగభూషణ పాల్గొన్నారు.

సిపి బ్రౌన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని గ్రంథాలయంలో సోమవారం ఆంగ్ల విద్యావేత్త సిపి బ్రౌన్ జయంతి వేడుకలు నిర్వహించారు. గ్రంథాలయ పాఠకులు మాట్లాడుతూ ఆంగ్ల విద్యావేత్త ఇంగ్లీష్ డిక్షనరీలను తెలుగు డిక్షనరీగా అనువాదం చేసి మనకు మన తెలుగు భాషలో అర్థమయ్యే విధంగా ఎన్నో విధాలుగా పుస్తకాలు రచించడం జరిగింది అని ఆయన యొక్క కార్యక్రమాలు పురస్కరించుకుంటూ ఆయన పుట్టినరోజు ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఇబ్రహీం పాఠకులు మంజునాథ్ రాజశేఖర్ నాగరాజు శశి కుమార్, తదితరులు పాల్గొని సి పి బ్రౌన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

భక్త కనక దాసు విగ్రహ ఆవిష్కరణకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-పెనుకొండ: సత్యసాయి జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు సామకోటి ఆదినారాయణ.భక్త కనక దాసు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి, పరిగి మండలం, గణపతి పల్లె కురుబ కులస్తులు సత్యసాయి జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు సామకోటి ఆదినారాయణ ని పుట్టపర్తిలో మర్యాద పూర్వకంగా కలిసి విగ్రహా ఆవిష్కరణకు సంబంధించి మాట్లాడుతూ, సామకోటి ఆదినారాయణ రూ.10వేలు అందజేయడం జరిగింది. జాతి, మతం కంటే మానవత్వం గొప్పదని చాటి భక్తి, సమానత్వం, ప్రేమ సందేశాలను ప్రపంచానికి అందించిన మహానుభావుడు. సమాజంలో ఉన్నత దిగువ వర్గాల మధ్య వివక్షతను తొలగించడానికి తన కీర్తనల ద్వారా ప్రబోధించిన శ్రీ కృష్ణుని అద్వితీయ భక్తుడు దాస శ్రేష్ఠ కనక దాసు అని కొనియాడారు.

బాలికల గురుకుల పాఠశాలలో అక్రమంగా ప్రవేశించిన వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-కదిరి: అడపాల వీధిలో ఉన్న బాలికల గురుకుల పాఠశాలలోకి అక్రమంగా ప్రవేశించి బాలికలను భయభ్రాంతులకు గురిచేసిన వ్యక్తి అరెస్ట్. చేసి రిమాండ్ కు తరలించిన్నట్లు పట్టణ సీఐ నారాయణ రెడ్డి తెలిపారు.ఈనెల 7న ఎస్టి బాలికల గురుకుల పాఠశాలలో సెక్యూరిటీ గార్డ్ భూక్య ఉమాదేవి భాయి ఇచ్చిన ఫిర్యాదదు మేరకు కుమ్మరోల్లపల్లి గ్రామానికి చెందిన ఎర్ల మహేష్ అక్రమంగా హాస్టల్లోకి కాంపౌండ్ గోడ దూకి ప్రవేశించాడని పట్టుకునే ప్రయత్నం చేసినప్పుడు అతని వద్ద ఉన్న కర్ర తీసుకొని తనతో పాటు హాస్టల్లో ఉన్న బాలికలను చంపుతానని భయపెట్టి గోడ దూకి పారిపోయాడని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసామని కమ్మరోల్లపల్లి గ్రామ శివారులో అరెస్టు చేసి మెజిస్ట్రేట్ వద్ద హాజరు పరచగా ముద్దాయి 14 రోజులు రిమాండ్ విధించిందని తెలిపారు.

ఎక్సైజ్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-ఉరవకొండ : ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ పి. నాగమద్దయ్య అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఎన్‌ఫోర్స్మెంట్) ఎం.శ్రీరామ్ సోమవారం ఉరవకొండ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మద్యం దుకాణాల్లో మద్యం బాటిళ్ల విక్రయాలు పూర్తిగా "ఏపి ఎక్సైజ్ సురక్ష" మొబైల్ యాప్ ద్వారా యాప్ ద్వారానే జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, కొనుగోలుదారులలో కూడా అవగాహన కల్పించి ఈ "ఏపి ఎక్సైజ్ సురక్ష" యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని యాప్‌లోని ' కన్స్యూమర్ ' ఫీచర్ ద్వారా వినియోగదారులు తాము కొన్న మద్యం బాటిళ్ల పైన ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్‌చేసి స్వయంగా మద్యం బాటిల్ ప్రమాణాలను నిర్ధారించుకొనే విధంగా చూడాలని, బెల్ట్ షాప్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని పూర్తిగా నియంత్రించాలని, కర్ణాటక మద్యం అక్రమ రవాణా అరికట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర, ఎస్.వీరస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

విలేఖరి శంకర్‌పై దాడి హేయం

విశాలాంధ్ర-చిలమత్తూర్: ప్రజాశక్తి విలేకరి శంకర్ పై దాడి చేసిన టీడిపి నాయకులు నాగరాజు యాదవ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం ఆద్వర్యంలో చిలమత్తూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం డీటీ జగన్నాథ్‌కు వినతిపత్రం అందజేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో టీడిపి ఆగడాలు అదికమయ్యాయని విలేకర్ల పై దాడి చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని అన్నారు. ఇది రాజ్యంగంపై జరిగిన దాడి అన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణ నియోజక వర్గంలో ఇలాంటి ఘటన జరుగుతుంటే ఆయన స్పందించక పోవడం ధుర్మార్గమైన చర్య అని అన్నారు. ప్రజాసామ్య వ్యవస్థలో పత్రికా స్వేచ్ఛను కాపాడల్సిన బాద్యత ప్రజా ప్రతినిధులపై ఉంటుందని అన్నారు. అవినీతీపై ప్రశ్నిస్తే విలేకర్ల పై దాడి చేయడం దారుణం అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటేష్, రామచంద్ర, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ సుమన్‌కు సన్మానం

విశాలాంధ్ర - అగళి : స్థానిక పోలీస్ స్టేషన్లో ఇటీవల కొత్తగా ఎస్ ఐ గా బాధ్యతలు చేపట్టిన సుమన్‌ను సోమవారం మాజీ ఎంపిపి బసవరాజు, మాజీ సర్పంచ్ శివలింగప్పలు అతనికి శాలువా కప్పి పూలమాలు వేసి ఘనంగా సత్కరించారు. శాంతి భద్రతల విషయంలో ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని ఎస్సై సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

విలేకరిపై దాడికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కొత్తచెరువు: చిలమత్తూరు మండలం ప్రజాశక్తి విలేఖరి శంకరప్పపై, టిడిపి నాయకులు గొల్ల నాగరాజు యాదవ్ కుమారుడు హరీష్ యాదవ్ వారి అనుచరులు విచక్షణారహితంగా కట్టలతో దాడుకు పాల్పడ్డారని వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని. సిపిఎం మండల కార్యదర్శి ముత్యాలు, తెలిపారు. రహదారి పనులను నాసిరకంగా వేస్తున్నారని పత్రికలో రాసినందున పథకం ప్రకారం విలేకరి ఇంటిపైన ఆయన పైన దాడి చేసి తీవ్రంగా గాయపరిచారన్నారు తక్షణమే కేసు నమోదు చేసి వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

సత్యసాయి వ్యాసరచన పోటీల్లో డిగ్రీ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-ఉరవకొండ: భగవాన్ సత్యసాయి బాబా శతవర్ష జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా శ్రీ సత్య సాయి సంస్థలు నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో ఉరవకొండ డిగ్రీ కళాశాల విద్యార్థునులు ప్రతిభ చూపి జిల్లాస్థాయిలో బహుమతులు సాధించారు. తెలుగు మీడియంలో ద్వితీయ బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ విద్యార్థి టీ.మహేశ్వరి ద్వితీయ బహుమతి సాధించగా, ఇంగ్లీష్ మీడియంలో ఫైనల్ బీఎస్సీ కెమిస్ట్రీ విద్యార్థిని వి.కవిత తృతీయ బహుమతిని గెలుచుకున్నారు. వీరికి అనంతపురం నగరంలోని సత్యసాయి భజన మందిరంలో సత్యసాయి సేవా సంస్థ ప్రతినిధులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఆదినారాయణ, వైస్ ప్రిన్సిపల్ టి.ఎస్ మస్తానప్ప అధ్యాపకులు డాక్టర జి అయ్యన్న, డాక్టర్ బి.వెంకట రాముడు, డాక్టర్ జె. కృష్ణవేణి ఏం.పరమేష్ అభినందించారు.

రోడ్ల నిర్మాణ నాణ్యతలో రాజీ పడొద్దు

విశాలాంధ్ర-రాప్తాడు: రోడ్ల నిర్మాణ నాణ్యతలో రాజీ పడొద్దని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి అన్నారు. రాప్తాడు గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్లను టీడీపీ మండల కన్వీనర్ పంపు కొండప్ప, సర్పంచ్ సాకే తిరుపాలు, డిప్యూటీ ఎంపీడీఓ అశోక్ బాబు, పీఆర్ జేఈ కిషోర్, ఆర్.డబ్ల్యూ.ఎస్. జేఈ వరలక్ష్మి, కాంట్రాక్టర్ సోమర నారాయణస్వామితో కలిసి పరిశీలించారు. పంచాయతీ అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం హర్షనీయమని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ తలారి శివ, తలారి నాగరాజు, వర్క్ ఇన్‌స్పెక్టర్ బాబు ఉన్నారు.

12న ప్రజా ఉద్యమ ర్యాలీ

విశాలాంధ్ర-కూడేరు : మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సూచనలు మేరకు ఈనెల 12న ఉరవకొండలో జరుగు మెడికల్ కాలేజీ ప్రవేటికరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం ర్యాలీని జయప్రదం చేయాలని రాష్ట్ర ఎంపీపీ ల సంఘుస్త్ర కార్యదర్శి కూడేరు ఎంపీపీ నారాయణ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బైరెడ్డి పిలుపు నిచ్చారు. ర్యాలీ పోస్టర్లను విడుదల చేశారు జగన్మోహన్ రెడ్డి దాదాపు 17 మెడికల్ కాలేజీలో రూ.8500లు వెచ్చించి నిర్మించిన వైద్య కళాశాలలు ఈరోజు ప్రైవేటీకరణ చేయడం దారుణమని అన్నారు.

వాచ్‌మెన్‌తో పోస్టుమార్టం విధులపై కలెక్టర్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక సాధారణ వాచ్‌మెన్ చేత పోస్టుమార్టం (పీఎం) విధులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి ఈ సంఘటనపై పూర్తిస్థాయి విచారణ చేసి తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ, జై భీమ్ రావ్ భారత్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ సోమవారం జిల్లా కలెక్టర్ కి గ్రీవెన్స్‌లో అర్జీ సమర్పించారు. రామప్ప నాయక్ విలేకరులతో మాట్లాడుతూ, ఉరవకొండ ఆసుపత్రిలోని కొందరు సిబ్బంది అండదండలతో వాచ్‌మెన్ నాగేంద్ర పోస్టుమార్టం విధులు నిర్వహిస్తున్నారని సాధారణ సెక్యూరిటీ గార్డుగా పనిచేయాల్సిన వాచ్‌మెన్ ఎటువంటి శిక్షణా లేకుండా, అత్యంత ముఖ్యమైన, చట్టబద్ధమైన పని అయిన పోస్టుమార్టం డ్యూటీని నిర్వహించడం వైద్య చట్టపరమైన నిబంధనలకు విరుద్ధం స్పష్టం చేశారు. అసిస్టెంట్‌గా అధికారికంగా నియమితులైన అశోక్ ను మెడికల్ ఆఫీసర్... కంప్యూటర్ ఆపరేటర్, డ్రెస్సింగ్ వంటి ఇతర విధులకు పరిమితం చేస్తున్నారని అన్నారు. వాచ్‌మెన్ మృతుల బంధువుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన తీవ్ర ఆరోపణ చేశారు. ఈ చర్యలకు సహకరిస్తున్న మెడికల్ ఆఫీసర్ పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

పిల్లల భవిష్యత్తు కోసం కోటి సంతకాల సేకరణ..

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం ఆవరణలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు బొంబాయి రమేష్ నాయుడు ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకు లతో కలిసి కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులు,పేద ప్రజల కోసం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలను నిర్మించారు. వాటిని ప్రైవేటీకరణ చేయాలనే కూటమి ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకోవాలి పిల్లల భవిష్యత్తు కోసం ప్రతి కార్యకర్త పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు, వార్డ్ సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేశారు.

రైల్వే బ్రిడ్జి వద్ద లైట్లు ఏర్పాటు చేయండి

మానవ హక్కుల సంఘం నాయకుడు పాపన్న

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోని పెనుగొండ రహదారిలో రైల్వే బ్రిడ్జి కింద. నల్లగొండ రైల్వే స్వరంగంలో లైట్లు ఏర్పాటు చేయాలని. కోరారు. పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ మౌర్యం భరద్వాజ్ కి వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ లైట్లు లేనందున బ్రిడ్జి కింద వెళ్లాలంటే మహిళలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు పలుమార్లు ప్రమాదాలు సంభవించాయన్నారు. అలాగే కొత్తచెరువు గ్రామంలో పలు వీధులలో వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు షిరిడి సాయిబాబా ఆలయం వద్దే వీధి లో మరియు గ్రామంలో మరికొన్ని వీధులలో లైట్లు లేకపోవడంతో కాలనీలోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు తక్షణమే వీటిని ఏర్పాటు చేసేలా చూడాలని కోరారు.

వైసీపీ మాజీ సర్పంచ్ విరాళం

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ తీపి ఫయాజ్ అహ్మద్ మండల పరిధిలో ఉన్న నూతన కాలువ గ్రామం నందు. మహబూబ్ సుబహాని. దర్గా. నిర్మాణానికి 5000. వేల రూపాయలు నగదు కమిటీ సభ్యులకు అనుజేశారు ఈ సందర్బంగా నూతనంగా గ్రామస్తులు ఫయాజ్ అహ్మద్ కు అభినందనలు తెలియజేశారు.